క్లుప్తంగా

ఉచితంగా స్టడీ మెటీరియల్



విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా ఆంగ్ల స్టడీ మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. అదే కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తమ్మినేని ఆనందరావు తన సొంత ఖర్చుతో సుమారు రూ.10 వేలు విలువ కలిగిన స్టడీ మెటీరియల్‌ను 45 మంది విద్యార్థినులకు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎస్.శోభారాణి చేతులమీదుగా విద్యార్థినులకు అందజేశారు.

టెక్కలిపట్నంలో కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

పలాస: మండలంలోని టెక్కలిపట్నంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ సౌజన్యంతో కైలాసవాసా చారిటబుల్ (శర్మ) ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారిచే శిబిరం జరిగింది. మొత్తం 89 మందికి కంటి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జి తెంబ రామారావు, కో–ఆర్డినేటర్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'



వీధులను పరిశీలిస్తున్న చిట్టి తదితరులు

పలాస: వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి సూచించారు. మండలంలోని బ్రాహ్మణతర్లా గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. సర్పంచ్ బాడాన పుష్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు దంతం వైకుంఠరావు తదితరులు వీధుల్లో తిరిగి ఇంటింటికీ వెళ్లారు. పంచాయతీ ఇచ్చిన తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్త బండికి అందజేయాలని సూచించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తి



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: నాణ్యమైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తి సాధ్యమని టెక్కలి వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ వి.జయరాజ్ అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మంచాలపేటలో పాడి రైతులకు పశుగ్రాసం పంటలపై సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి వెటర్నరీ ఏడీ మంద లోకనాథం, వెటర్నరీ అసిస్టెంట్లు టి.శాంతారావు, వెలమల భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

'జీడి పరిశ్రమలు తెరిపించాలి'



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కాశీబుగ్గ: మూసివేసిన జీడి పరిశ్రమలను తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని పలాస జీడి కార్మికులు కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన కలెక్టర్ స్పందనలో వినతిపత్రం అందజేశారు. వారం రోజులుగా జరుగుతున్న బంద్‌తో కార్మికులు రోడ్డున పడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాష్యూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శిష్టు గోపి, కార్మిక నాయకులు గజ్జి బాలయ్య, బగాది సింహాచలం, చొక్కర ఈశ్వరరావు, కొవిరి దేవరాజు, మార్పు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కారుకూతలు కూస్తే ఖబడ్దార్

- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మండిపడిన వలంటీర్లు
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- పలుచోట్ల దిష్టి బొమ్మలు దగ్ధం



కవిటి: మాట్లాడుతున్న వలంటీర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాళిదాస్



సోంపేట: పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వలంటీర్లు



సోంపేట: పవన్ కల్యాణ్‌పై ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు

కవిటి: కరోనా విపత్కర పరిస్థితిల్లోనూ ప్రాణాలకు తెగించి అత్యుత్తమ సేవలందించిన వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కారుకూతలు కూస్తే బాగోదని వలంటీర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు మద్దిలి కాళిదాస్ హెచ్చరించారు. మండలంలోని బొరివంక సచివాలయం ఆవరణలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. సమకాలీన రాజకీయాల్లో అపరిపక్వతకు మారుపేరుగా నిలిచిన పవన్ కల్యాణ్ తమపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వలంటీర్లపై ఆయన మాటలు దిగజారుడు స్థాయిలో ఉన్నాయని దుమ్మెత్తిపోశారు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

టెక్కలి: గ్రామ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు. టెక్కలిలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆధ్వర్యంలో గ్రామ వలంటీర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజుకొక ప్రాంతంలో విద్వేషాలు సృష్టించే విధంగా మాట్లాడుతున్న పవన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళలపై కనీస గౌరవం లేకుండా మాట్లాడడంపై దుమ్మెత్తిపోశారు. అనంతరం మానవహారం నిర్వహించి ప్యాకేజీ స్టార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు ఎన్.శంకర్, జి.మోహన్ రెడ్డి, ఎం.శంకర్, పి.శ్రీను, కె.కామేష్, జి.అప్పలరెడ్డి, ఎం.అప్పారావు, భాస్కర్‌రెడ్డి, ఎన్.భీమారావు, కె.ధర్మారావు, బి.సూర్యం, బి.శ్రీను, కూర్మారావు, ఢిల్లేశ్వరరావు, ఆర్.జయమోహన్ పాల్గొన్నారు.



టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దువ్వాడ వాణి, గ్రామ వలంటీర్లు



సోంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: రాష్ట్రంలోని వలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని నిరసనలు వెల్లువెత్తున్నాయి. ఈ మేరకు మండల వలంటీర్లు సోంపేట పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించడంతో పాటు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన చేపడుతున్న వలంటీర్లకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌లు సంఘీబావం తెలిపారు. స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లా వెంకటరమణ, పొడుగు కామేష్, శిలగాన భాస్కరరావు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. వలంటీర్లు వలన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం లబ్ధిదారులకు సకాలంలో చేరుతోందన్నారు. వలంటీర్ల సేవలను తక్కువ చేయడం సరికాదని హితవు పలికారు.

సోంపేట: స్థానిక పోలీసుస్టేషన్‌లో పవన్ కల్యాణ్‌పై మండల వలంటీర్లు ఫిర్యాదు చేశారు. వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ హైమావతిని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో వలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.ఖాళీ, వలంటీర్లు సునీల్, హరికృష్ణ, సురేష్ తదితరులు ఉన్నారు.

కాశీబుగ్గ: స్వచ్ఛంద సేవలకు అర్థం పవన్ కల్యాణ్‌కు తెలుసా అని పలాస–కాశీబుగ్గ వలంటీర్లు ప్రశ్నించారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద పవన్ వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయాల్లోకి పవన్ ఎందుకు వచ్చారో ముందు చెప్పాలని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం వలంటీర్లపై నోరు జారడం తగదన్నారు. మహిళలు, వ్యవస్థలను గౌరవించని వారికి రాజకీయాల్లోకి కొనసాగేందుకు అర్హత లేదన్నారు. వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గడప గడపకూ సంక్షేమం

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజా, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజాబాయ్, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, ఆర్.రంగారెడ్డి, ఆర్.శివారెడ్డి, నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, సుంకరి జనార్దన, దుంపల మురళీ, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, ఎస్వీ రమణ, మెట్టు వాసు, హనుమంతు దాలయ్య, మక్క నారాయణరావు, అక్కురాడ సురేష్, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, బగాది దివాకర్, పూజారి సత్యం, చుక్క లోకనాథం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, సింగూరు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారుని కుటుంబానికి అండగా ఉంటాం'



మృతుడు భార్య తిరుపతమ్మకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: చేపల వేటకు వెళ్లి సముద్రంలో మృత్యువాతపడిన బడే ఢిల్లేషు కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలుస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తెలియజేశారు. మండలంలోని సీహెచ్ కపాసుకుద్దిలో మృతుడు భార్య తిరుపతమ్మ, కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల బీమా పరిహారాన్ని అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సర్పంచ్ కాయ దమయంతి, మండల మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు కాయ భీమసేన్‌కు సూచించారు. ఆమెతో పాటు పులకల శ్రీరాములు తదితరులు ఉన్నారు. అలాగే ఆ కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్‌లు పరామర్శించారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఢిల్లేషు చిన్న కార్యం చేసేందుకు గాను ఎమ్మెల్సీ నర్తు రామారావు తనవంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కాయ భీమసేన్, పులకల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని నిరసన



నిరాహార దీక్ష చేస్తున్న సొండి సామాజిక వర్గం కుటుంబాలు

కంచిలి: మండలంలోని మతం సరియాపల్లి గ్రామానికి చెందిన సొండి సామాజిక వర్గం కుటుంబాలు తమకు న్యాయం చేయాలని స్థానిక గ్రామ సచివాలయం ముందు సోమవారం నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు నల్లాన లక్ష్మీనారాయణ, నల్లాన భాస్కరరావులు మాట్లాడుతూ తమ కుల సంఘ భవనం విషయంలో కొందరు అనవసరమైన ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ భవనాన్ని 13వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించినట్లు పేర్కొన్నారు. పూర్తిగా ప్రభుత్వం నిధులు, పంచాయతీ తీర్మానంతో నిర్మించిన భవనం విషయంలో ఇలా తప్పుడు ఫిర్యాదులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. దీనిపై సర్పంచ్ కొణపల సురేష్ మాట్లాడుతూ.. సంఘ భవనం పూర్తిగా ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. సంఘ భవనానికి, అవతలి వైపు ఉన్న ఇళ్లకు మధ్యలో గతంలో డ్రైనేజీ ఉండేదని, కాలక్రమేణా గ్రామంలో అన్ని డ్రైనేజీలు నీరు వెళ్లే మార్గం లేక పూడుకుపోయాయని, ప్రస్తుతం ఇక్కడ ఉన్న డ్రైనేజీ స్థలం కూడా ఎటువంటి ఆక్రమణలకు గురికాలేదని పేర్కొన్నారు. ఈ స్థల వివాదంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీహెచ్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఎస్.హైమావతిలు దీక్షా శిబిరానికి వచ్చి సంఘ భవనం స్థలం, సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. భవనాన్ని పూర్తిగా ప్రభుత్వ నిధులతో నిర్మించారని, 10 రోజుల్లో ఎండార్స్‌మెంట్ ఇస్తానని పేర్కొన్నారు. నిరసన శిబిరంలో సంఘ కార్యవర్గ సభ్యులు నల్లాన హరిబంధు, ఢిల్లీరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

'ఆక్రమణలు తొలగించాలి'



తహసీల్దార్ పాపారావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మందస: మండలంలోని ఉమాగిరి, పితాతొళి, పుచ్చపాడు, భైరిసారంగపురం, సొండిపూడి, మందస తదితర ప్రాంతాలకు సాగునీరందించే కాలువలపై ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ బడే పాపారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. సునాముది కాలువకు సంబంధించిన దేశబట్టి కాలువపై కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులకు సాగునీరు అందడం కష్టమవుతోందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి, కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. వినతిని అందించిన వారిలో పితాతొళి సర్పంచ్ చింతాడ సుధ, సచివాలయాల కన్వీనర్ సీహెచ్ గణపతి, రైతులు చింతాడ చలపతి, ఏకాంబరం, బి.సంజీవరావు, సీహెచ్ భాస్కరరావు, ఆదినారాయణ, తులసయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

టెక్కలి: మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ సూచించారు. టెక్కలి మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొండేల సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ మల్లేశ్వరరావు, ఈవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

కాశీబుగ్గ: మందస మండలం కొండలోగాం గిరిజన గ్రామంలో తప్పుడు పత్రాలతో గిరిజన భూములను ఆక్రమించి, అమ్మకాలు చేపడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టాలని గిరిజన సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు పలాస ఆర్డీవో కార్యాలయం ఎదురుగా సోమవారం నిరసన తెలిపి, ఆర్డీవో సీతారామమూర్తికి వినతిపత్రం అందించారు.

గర్భిణులకు మధ్యాహ్న భోజనం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో సోమవారం మధ్యాహ్నం 80 మంది గర్భిణులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు మధ్యాహ్న భోజనాలు అందించారు. గర్భిణుల నెలవారీ పరీక్షలు, స్కానింగ్ కోసం పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన వారికి సేవలు అందించారు. కార్యక్రమంలో పలాస సత్యసాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కాశీబుగ్గ: పలాస మండలం కేశపురం గ్రామానికి చెందిన కేన్సర్ బాధితుడు వెంకటి పాత్రోకు బ్రాహ్మణతర్లాకు చెందిన హెల్పింగ్ వారియర్స్ సభ్యులు రూ.20,000 ఆర్థిక సాయం సోమవారం అందించారు. కార్యక్రమంలో హెల్పింగ్ వారియర్స్ ఆర్‌జే ఈశ్వరరావు, పాపారావు, దిలీప్‌కుమార్, సూర్యనారాయణ, శ్యామ్, హరికృష్ణ, వేణు తదితరుల పాల్గొన్నారు.

మెడికల్ సెంటర్ నిర్మాణానికి విరాళం

వజ్రపుకొత్తూరు/కంచిలి: ఉద్దానం ప్రాంత పేద ప్రజల కోసం రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రోటరీ ఉద్దానం మెడికల్ సెంటర్ ప్రాజెక్టుకు పూండికి చెందిన యువతరం సేవా సమితి రూ.25 వేల విరాళం ఇచ్చింది. సోమవారం కంచిలి వెళ్లిన యువతర సేవా సమితి సభ్యులు అక్కడ సీతయ్య ఫౌండేషన్‌కు చెందిన రమేష్, మోహన్ చేతుల మీదుగా చెక్కు అందించారు. సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, ఇన్‌చార్జిలు గున్న వెంకటరమణ, అన్నెపు లక్ష్మణ్, గొరకల సునీల్ పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

ఇచ్ఛాపురం: పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులు తాగేందుకు ఆర్వో ప్లాంట్‌ని జేసీఐ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఏర్పాటు చేశారు. దీనిని తహసీల్దార్ పి.మీనాదేవి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జేసీఐ అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప్‌కుమార్, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు

ఇచ్ఛాపురం రూరల్: వర్షాభావంతో వరి నారుమడులు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి సూచించారు. మండలంలోని బూర్జపాడు, డొంకూరు పంట పొలాల్లోని వరినారును పరిశీలించారు.

జగనన్న సురక్ష.. అర్హులకు రక్ష

- జోరుగా 'జగనన్న సురక్ష'

జగనన్న సురక్ష కార్యక్రమం అర్హత ఉన్నా సాంకేతిక కారణాలతో పథకాలు అందుకోలేకపోయిన లబ్ధిదారులకు రక్షణగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సాంకేతిక సమస్యలతో పథకాలు అందనివారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారు. కావాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంతబొమ్మాళి: నౌపడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి



నందిగాం: నౌగాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్ తదితరులు



మందస: నారాయణపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో ధృవపత్రాలు అందజేస్తున్న పిరియా సాయిరాజ్